


2014 డిసెంబర్ 19

## ఆత్మిక తల్లి మరియు తండ్రితో పిల్లవాని యొక్క సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను ఆత్మను, బాబాకు చెందిన పిల్లవాడిని. నాకు ఆత్మిక తల్లి,తండ్రి అయిన బాప్ దాదా  ద్వారా పాలన లభిస్తుంది.  బాబా ద్వారా పాలన, ప్రత్యేకమైన ఆతిధ్యం, విశేషమైన పోషణ లభిస్తున్నాయి.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

ప్రియమైన మరియు మధురమైన నా బాబా.. నా హృదయపు లోతుల నుంచి నాకు తెలుసు, మీరు నావారు.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

నేను నిన్ను అపారంగా ప్రేమిస్తున్నాను. ఎలాగైతే  లౌకిక తల్లి తండ్రులు తమ పిల్లవాన్ని ఉదయమే శుభ్రం చేసి, ఆహారం తినిపించి, రోజంతటికీ కోసం తయారు చేస్తారో, అలాగే బాప్ దాదా కూడా నిన్ను అమృత వేళ అలా పాలన చేస్తారు. ఆత్మను శక్తులతో నింపి రోజంతటికీ కోసం తయారు

చేస్తారు. నీవు బాబాను గుర్తించి, హృదయ పూర్వకంగా "నా బాబా" అన్నావు. బాప్ దాదా ఆత్మిక ప్రేమను పదమాల రెట్లు ఇస్తారు.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా నేను వరదానాలను పొందుతున్నాను.

ఈ సంగమ యుగంలో, ప్రేమ సాగరుడు, ప్రేమ అనే వజ్రాలను మరియు ముత్యాలను ఇస్తారు. ఈ ప్రేమకున్న శక్తి ద్వారా పరిస్తితులనే పర్వతాలు కూడా నీటిలా, తేలికగా అయిపోతాయి. మాయ యొక్క రూపం ఎంత భయానకంగా ఉన్నా, నీకు ఒక్క సెకండ్ లో ప్రేమ సాగరునిలో లీనమవడం తెలుసు కనుక, మాయ అనే సింహం కూడా పిల్లిలా అయిపోతుంది.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాత గా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబా కి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.